సిరిసిల్ల రూరల్: లక్ష్మీపూర్‌లో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు,

ఓబులాపూర్‌లో మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,ప్రజాప్రతినిధులు,

తంగళ్లపల్లిలో కొనుగోలు కేంద్రంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు

మూడోసారి సీఎంగా కేసీఆరే ఖాయం

- మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు , ప్రజాప్రతినిధులు
- రామన్నకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

సిరిసిల్ల టౌన్: 3వ వార్డులో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ; పెద్దబజార్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, కేటీఆర్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 27: రాష్ట్రానికి మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తంగళ్లపల్లి మండలం చీర్లవంచ, లక్ష్మీపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పుర్మాణి రాంలింగారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా మహిళలు, ప్రజాప్రతినిధులు, నేతలు బతుకమ్మలు, బోనాలు, డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరి మంత్రి కేటీఆర్ దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా సిరిసిల్లను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. చీర్లవంచలో త్వరలోనే ఆక్వాహబ్, ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నారని, 10 వేల మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. అన్ని విధాలా అండగా ఉన్న మంత్రి కేటీఆర్‌ను మరోసారి పెద్ద మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ పదేళ్ల క్రితం ఎట్లుండే సిరిసిల్ల..ఇప్పుడు ఎట్లున్నదో తెలిసిందే నన్నారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు జక్కుల రవీందర్, మిట్టపల్లి పద్మ, ఎంపీటీసీ నలువాల రేణుక, జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్, గ్రామాధ్యక్షుడు బియ్యాల కొండల్‌రావు, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొగిలంచ బ్రహ్మం, కమలాకర్‌రావు, గంగు పరశురాములు, శ్రీకాంత్, స్వామి, ప్రశాంత్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి, పిట్ల శ్రీను, వేల్పుల రాజు, మహేశ్, అంజయ్య, మధు, అంజి, పాపారావు, నల్లగొండ ప్రవీణ్, ఉపసర్పంచ్ నాయిని వేణు, మాజీ సర్పంచ్ అర్కుటి మహేశ్, ములిగే ప్రబాకర్, మల్లారపు నరేశ్, కృష్ణ భగవాన్, సాయికృష్ణ, శేఖర్, రాంరెడ్డి, గుండెటి భారతి, కాంబోజి అరుణ, వట్టమల్ల రాణి తదితరులు ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌కే పట్టం కడుదాం

సిరిసిల అభివృద్ధి ప్రదాతమంత్రి కేటీఆర్‌కే మరోసారి పట్టం కడుదామని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. సోమవారం తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్, రాళ్లపేట, వేణుగోపాలపూర్‌లో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచార ర్యాలీ నిర్వహించగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, రాంలింగారెడ్డి, సర్పంచులు నర్సయ్య, బాలయ్య, బాలసాని పరశురాములుగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వంగ లలిత, ప్యాక్స్ డైరెక్టర్ పరశురాములు,కొత్త సంతోష్‌గౌడ్, రామచందర్‌రావు, సుధాకర్‌రెడ్డి, తీగల దుర్గయ్య, బాపురెడ్డి ఉన్నారు.

కేటీఆర్‌కు మద్దతుగా భారీ ర్యాలీలు

తంగళ్లపల్లి మండలంలో కేటీఆర్‌కు మద్దతుగా ర్యాలీలు తీశారు. తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, అంకారపు రవీందర్, జంగపల్లి శేఖర్, సల్లంగుల బాలకృష్ణ, క్యారం జగత్, చందు, సద్దరోజా, సాహేద బేగం, నస్రీన్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రరావు, తాండ్ర రవీందర్‌రావు, నులుగొండ శ్రీనివాస్, కర్నే బాలయ్య, మహేశ్, శోభన్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి ఉన్నారు. రామచంద్రాపూర్, ఇందిరానగర్, భరత్‌నగర్‌లో డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు ఇంటింటా ప్రచారం చేశారు. చైర్మన్ దుబ్బాక రమేశ్, ఎంపీటీసీ బైరి నేని రాము, దుబ్బాక శ్రీనివాస్ ఉన్నారు.

సిరిసిల్ల విలీన గ్రామాల్లో..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మ్యానిఫెస్టో పత్రాలను అందించి, కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్యయాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకట రమణారావు, బీఆర్ఎస్ నేతలు గండ్ర రమేశ్ రావు, జూపల్లి శ్రీనాథరావు, షేక్‌అలీ, బాలరాజు గౌడ్, మేడుదుల దేవయ్య, తిరుపతినాయక్, బూర నరేశ్‌కుమార్, గుగిల్ల అజయ్, బూర తిరుపతి, నర్మేట ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

కార్మిక క్షేత్రం గులాబీమయం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో సిరిసిల్ల పట్టణం గులాబీమయమైంది. సోమవారం జిల్లా కేంద్రంలో కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. 3వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో నాయకులు గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ మంత్రి కేటీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. పెద్ద బజార్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు కొమ్మురాజుల చందు, చవటపల్లి శేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, బూత్ కమిటీల ఇన్‌చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్‌వై, బీఆర్ఎస్‌కేవీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

గంభీరావుపేట, నవంబర్ 27: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బూతుల వారీగా నేతలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు ఓట్లను అభ్యర్థించారు. నేతలు కమ్మరి రాజారాం, ఎర్ర ఎల్లాగౌడ్, మహేశ్‌యాదవ్, మట్ట మల్లారెడ్డి, సాయిరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 27: మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, వైస్ఎంపీపీ కదిరె భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సోమవారం గడపగడపకూ తిరిగి ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు మునిగె దేవయ్య, దనాల ఉప్పలయ్య, మామిండ్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

దేశానికే ఆదర్శం.. తెలంగాణ ప్రభుత్వం

ముస్తాబాద్, నవంబర్ 27: తెలంగాణను అన్న రంగాల్లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రామన్నకు భారీ మోజార్టీ ఇవ్వాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు, అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్‌లు తన్నీరు గౌతంరావు, గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, సీనియర్ నాయకులు వెన్నమనేని పూర్ణచందర్‌రావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, జెల్ల వెంకటస్వామి, నర్సింగరావు, లక్ష్మణ్‌రావు, సంతోష్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌గౌడ్, చాడ శ్రీనివాస్, చెవుల మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల అంజయ్య, కోల కృష్ణ, సతీశ్, కనకయ్య, కిట్టు, సందేవ్, రాకేశ్, చింటు, సోషల్ మీడియా వారియర్ నాని పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మండల కేంద్రంలోని 15 మంది యువకులు మంత్రి కేటీఆర్‌పై అభిమానంతో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. చింతల నరేశ్, గొట్టె అనిల్, పార్శా కిషన్, సుంకరి కిశోర్, మిస బాబు, చింతల దేవేందర్, తలారి నవీన్, జంగం శేఖర్, బడుగు రాకేశ్ పార్టీలో చేరగా పట్టణాధ్యక్షుడు నర్మింహారెడ్డి, సంతోష్‌రావు, రమేశ్‌రెడ్డి, సర్వర్ పాషా, మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఆవునూర్‌లో బైక్ ర్యాలీ

సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత రామన్న భారీ మెజార్టీతో గెలవాలని ఆవునూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచులు బద్ది కళ్యాణి, కాసోల్ల పద్మ, దమ్మ రవీందర్ రెడ్డి, గ్రామాధ్యక్షుడు పొన్నాల పద్మారెడ్డి, నాయకులు దుర్గాప్రసాద్, బద్ది భాను, జవ్వాజి బాలకృష్ణ గౌడ్, కోటగిరి నాగరాజు, గౌడ సంఘం అధ్యక్షుడు పొట్టి నర్సయ్య గౌడ్, నాయకులు బండి ఆశ గౌడ్, బైరి నర్సయ్య, బురజుకింది వెంకటేశం, బైరిశ్రీను, జవ్వాజి చంద్రశేఖర్, చేపూరి రాజయ్య, బండి ఆదర్శ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: సముద్రలింగాపూర్‌లో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నేతలు

ముస్తాబాద్: పోతుగల్‌లో రామన్నకు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం మహిళలు

మండల కేంద్రంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు